మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 28-07-2025 | సంపుటి : 14 | సంచిక :52 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 28-07-2025 | Volume :14 | Issue:52 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## గన్స్‌తో యుద్ధాలు గెలవలేం..



ఆధునిక యుద్ధాలను "తుపాకులు, బుల్లెట్లతో గెలవలేం" అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆదివారం వివిధ సంస్థల లాజిస్టిక్స్ నిర్వహణ ఆపరేషన్ సిందూర్ విజయానికి నిర్ణయాత్మక అంశం అని అన్నారు. గుజరాత్‌లోని వడోదరలో గతి శక్తి విశ్వవిద్యాలయం 3వ స్నాతకోత్సవంలో జరిగిన సభలో వర్చువల్‌గా ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆధునిక యుద్ధంలో లాజిస్టిక్స్ నిర్వహణ ఒక దేశం విధిని నిర్ణయిస్తుందని రాజ్‌నాథ్ తన ప్రసంగంలో అన్నారు. కానీ లాజిస్టిక్స్ అంటే కేవలం వస్తువులను పంపిణీ చేయడం మాత్రమే కాదని, దీనిని వ్యూహాత్మకంగా ముఖ్యమైన రంగంగా పరిగణించాలని ఆయన నొక్కి చెప్పారు.

"ప్రపంచం మారుతున్న వేగం ఆకట్టుకునేలా, దిగ్భ్రాంతికరంగా ఉంది. రక్షణ రంగం కూడా పరివర్తన చెందుతోంది, యుద్ధ పద్ధతుల్లో ప్రధాన మార్పులు కనిపిస్తున్నాయి. నేటి యుగంలో యుద్ధాలు తుపాకులు, బుల్లెట్ల ద్వారా మాత్రమే గెలవవు, కానీ వాటి కాలపరిమితి డెలివరీ ద్వారానే గెలుస్తాయి" అని ఆయన అన్నారు. "ఆపరేషన్ సిందూర్ విజయంలో లాజిస్టిక్స్ నిర్వహణ నిర్ణయాత్మక అంశం. మన సాయుధ దళాలను సమీకరించడం నుండి సరైన సమయంలో సరైన స్థలంలో అవసరమైన సామగ్రిని అందించడం వరకు వివిధ సంస్థలు లాజిస్టిక్‌లను నిర్వహించిన విధానం ఆపరేషన్ విజయానికి నిర్ణయాత్మక అంశంగా నిరూపించబడింది" అని ఆయన అన్నారు. లాజిస్టిక్స్ లేని ఆధునిక యుద్ధం గందరగోళ ప్రాంతంగా మారుతుందని రాజ్‌నాథ్ అన్నారు, బలమైన లాజిస్టిక్స్ ఉంటేనే దేశ సరిహద్దులు బలంగా ఉంటాయని అన్నారు.

అది యుద్ధం అయినా, జాతీయ విపత్తు అయినా లేదా మహమ్మారి అయినా, ఒక దేశం తన లాజిస్టిక్ సపోర్ట్ చైన్‌ను "స్థిరంగా, సురక్షితంగా, సామర్థ్యంగా" ఉంచుకోవడం చాలా ముఖ్యం అని రక్షణ మంత్రి అన్నారు. సైన్యానికి లాజిస్టిక్స్ అంటే ఆయుధాలు, ఇంధనం, రేషన్లు, మందులను సకాలంలో డెలివరీ చేయడమేనని, కానీ నేవీకి అంటే ఓడలకు విడిభాగాలు, ఇతర పరికరాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని రాజ్‌నాథ్ అన్నారు. మన వైమానిక దళం గ్రౌండ్ సపోర్ట్, నిరంతర ఇంధన సరఫరా సహాయంతో జెట్‌లు ఎటువంటి ఆటంకాలు లేకుండా తమ విమానాలను కొనసాగించేలా చూసుకోవడం చాలా ముఖ్యం. మన దగ్గర అధునాతన క్షిపణి వ్యవస్థలు ఉన్నప్పటికీ వాటిని ప్రయోగించడానికి అవసరమైన ఎలక్ట్రానిక్స్ సకాలంలో రాకపోతే, ఆ సాంకేతికతకు ఉపయోగం లేదు అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతి శక్తి చొరవ గురించి కూడా ఆయన మాట్లాడారు. దీనిని లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ ఆలోచన పొడిగింపుగా అభివర్ణించారు.

## మోదీతో ఏం జరిగిందో ఆయనే చెప్పాలి

# ధన్‌ఖడ్ రాజీనామాపై ఖర్గే



బెంగళూరు: ఆరోగ్య కారణాలతో ఉప రాష్ట్రపతి పదవికి జూలై 21న జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేసినప్పటికీ ఆయన రాజీనామాకు కారణాలపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కూ మధ్య అంశమని అన్నారు. అసలైన కారణం ఏమిటనే దానిపై తనకు సమాచారం లేదని చెప్పారు. రైతులకు అనుకూలంగా మాట్లాడినందుకే ధన్‌ఖడ్ బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చిందా అని మీడియా అడిగిన ప్రశ్నకు ఖర్గే స్పందిస్తూ, ఆ విషయాలు తనకు తెలియవని, ఆయన ఎప్పుడూ ప్రభుత్వం పక్షానే ఉండేవారని, అసలు ఏమి జరిగిందనేది ఆయనే చెప్పాలని అన్నారు. రాజ్యసభ చైర్మన్‌గా జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన హయాంలో ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారని, కీలక అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలకు తరచు అనుమతి నిరాకరించేవారని ఖర్గే వ్యాఖ్యానించారు. రైతులు, పేదలు, అంతర్జాతీయ అంశాలు, విదేశాంగ విధానం వంటి పలు అంశాలపై ఏరోజూ రాజ్యసభ చైర్మన్‌గా ఆయన తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. దళిత మహిళలు, దళితులు, అట్టడుగు వర్గాలపై అకృత్యాలు, హిందూ-ముస్లిం ఘర్షణల ఘటనలు వంటి అంశాలపై నోటీసులు ఇచ్చి ప్రస్తావించేందుకు ప్రయత్నించినప్పుడు కూడా తమకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదన్నారు. ధన్‌ఖడ్ ఎందుకు రాజీనామా చేశారనేది ఆయనకు, మోదీకి మధ్య అంశమని, ఆ కారణం ఏమిటనేది చెప్పాల్సింది కూడా ఆయనేనని అన్నారు.

## టీ బీజేపీ చీఫ్ అసత్యాలు మాట్లాడుతున్నారు.. మంత్రి పొన్నం ఫైర్



సిద్దిపేట జిల్లా: బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావుకి మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రామచంద్రరావుకి గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయం, ఎరువులు ఎక్కడి నుంచి వస్తాయో సరిగా తెలియనట్లు ఉందని విమర్శించారు. విగతా అన్నిరకాల విత్తనాలు, నీళ్లు, విద్యుత్ అన్ని రకాల వస్తువులు రాష్ట్రాలు ఇస్తాయని.. ఎరువుల తయారీ కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉంటాయని వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ నేతలు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి సరైన విధంగా ఎరువులు సరఫరా చేయమంటే చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రప్రభుత్వం ఎరువులు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తల్లేదని బీజేపీ నేతలు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. దేశంలో 29 రాష్ట్రాల్లో తెలంగాణ పట్ల కేంద్రప్రభుత్వం వివక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రామచంద్రరావు మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దగ్గర కూర్చొని తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయించాలని కోరారు మంత్రి పొన్నం ప్రభాకర్. రైతుల దగ్గర తమకు రాజకీయాలు అవసరం లేదని స్పష్టం చేశారు. యావత్ రైతాంగం ఎరువులు కావాలని డిమాండ్ చేస్తోందని.. కేంద్ర ప్రభుత్వాన్ని ఎరువులు సరిపడా సరఫరా చేయాలని తాము కోరుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత కేంద్రమంత్రిని కలిశారని.. ఎరువులు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. బీజేపీ నాయకత్వానికి కనీసం దున్నపోతు మీద వాన పడ్డట్లుగా కూడా లేదని విమర్శించారు. కాంగ్రెస్ ఎరువులు దాచిపెడుతోందని రామచంద్రరావు అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు మంత్రి పొన్నం ప్రభాకర్. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎరువులు వచ్చిన స్టాక్ ఎంత.. సరఫరా ఎంత రావాల్సిందో ముందు తెలుసుకోవాలని సూచించారు. రామచంద్రరావు వెంటనే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే ప్రయత్నం చేయాలని కోరారు. వ్యవసాయం, రైతులు, పల్లెలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు అంటే ఆయనకి తెలియదని.. హైదరాబాద్‌లో కూర్చొని ఏది పడితే అది మాట్లాడతానంటే నడవదని హెచ్చరించారు. రైతులు అర్థం చేసుకోవాలని.. ఎరువులు కేంద్రం పరిధిలో ఉంటాయని చెప్పుకొచ్చారు. అన్నదాతలను ఇబ్బంది పెట్టే విధంగా బీజేపీ నేతలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకు సరిపడా ఎరువులు ఇవ్వాలని రైతుల పక్షాన కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## కవిత ప్రశ్నల వర్షం



వరంగల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మిర్చి రైతుల కోసం ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పోరాడుతున్నారని.. కానీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ఫ్లైట్‌మోడ్‌కు వెళ్లిపోయారని విమర్శించారు. ఇవాళ(ఆదివారం జులై 27) వరంగల్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. వరంగల్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని.. కానీ దానిని ఇప్పటికీ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని ఆరోపించారు ఎమ్మెల్సీ కవిత. సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ రైతులను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. రైతు

2లో

## సీఎం రమేష్‌ను తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా? బండి సంజయ్ సవాల్!



తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. కంచె గచ్చిబౌలి భూముల కేంద్రంగా మొదలైన రాజకీయ రచ్చ%ొ% కోవర్టు రాజకీయాలు, డైవర్ట్ పాలిటిక్స్ అంటూ నెక్స్ట్ లెవల్‌కి వెళ్లాయి. కేటీఆర్ వర్సెస్ సీఎం రమేశ్ ఎపిసోడ్ మరో మలుపు తిరిగింది. ఇద్దరి మధ్యలోకి తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంట్రీ ఇచ్చారు. రావడం రావడంతోనే కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్ విసిరారు. సీఎం రమేష్‌ను కరీంనగర్‌కు తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా? అంటూ బండి ప్రశ్నించారు. పదేళ్లలో కేటీఆర్ అవినీతిపై సాక్ష్యాలతో చర్చకు వస్తామని చెప్పారు. సీఎం రమేష్ వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధం లేదంటూనే%ొ% సీఎం రమేష్ ఆర్థికసాయంతోనే కేటీఆర్ మొదటి సారి గెలిచారని ఆరోపించారు.

అయితే అంతకు ముందు కేటీఆర్ అగ్గి రాజేయడంతో%ొ% పొలిటికల్ బాంబులు ఓరేంజ్‌లో పేలాయి. కేటీఆర్ వర్సెస్ సీఎం రమేష్ ఫైట్‌లోకి అధికార కాంగ్రెస్ ఎంట్రీ ఇవ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. కంచె గచ్చిబౌలి భూముల కోసం సీఎం రమేష్‌కి ఫ్యూచర్ సిటీలో రూ.16 వందల కోట్లకు పైగా రోడ్ల కాంట్రాక్ట్ ఇచ్చారంటూ కేటీఆర్ పేల్చిన ఒక్క బాంబ్‌కి సీఎం రమేష్ కౌంటర్ బాంబ్‌లు పేల్చారు. తనకు ఆ కాంట్రాక్ట్‌తో సంబంధం లేదంటూనే%ొ% కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.

2లో

## కర్రు కాల్చి వాత పెట్టాలి..

హనుమకొండ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు కోరారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సామాజిక న్యాయం పాటించిందని.. ఈసారి జరిగే ఎన్నికల్లో సామాజిక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ ఎన్నికల్లో తమదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని బంపర్ మెజార్టీతో గెలిపిస్తేనే రేవంత్ ప్రభుత్వం సెట్ రైట్ అవుతుందని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు మంచిగా పనిచేస్తారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారేవంత్



2లో

## కొడుకును బస్టాండ్‌లో వదిలేసి ప్రియుడితో పరార్..




ఈ మధ్య కాలంలో సోషల్ మీడియా వేదికగా ప్రేమలు వికసిస్తున్నాయి. పెళ్లయిన వారు కూడా తప్పుదోవ పడుతున్నారు. తాజాగా, నల్గొండ జిల్లాలో మనసు కలిచి వేసే సంఘటన ఒకటి చోటుచేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం అయిన ప్రియుడి కోసం ఓ మహిళ దారుణానికి ఒడిగట్టింది. కొడుకును బస్టాండ్‌లో ఒంటరిగా వదిలేసి ప్రియుడితో వెళ్లిపోయింది. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. నల్గొండకు చెందిన ఓ మహిళకు

2లో

# సీఎం రమేష్‌ను తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా? బండి సంజయ్ సవాల్!

ఢిల్లీలో నా ఇంటికి వచ్చింది మరిచిపోయారా%ౌ%.? కవిత విచారణ ఆపేస్తే బీజేపీలో %దీ=ూ%ను విలీనం చేస్తామన్నది నిజం కాదా%ౌ%? మాల్దీవులు, అమెరికా ఎలా వెళ్లారో, ఎందుకు వెళ్లారో చెప్పమంటారా%ౌ%? అంటూ కౌంటర్‌గా మాటల బాంబులు వదిలారు సీఎం రమేష్.
సీఎం రమేష్‌కి ట్వీట్‌తో కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. కంచ గచ్చిబౌలి భూములు, ఫ్యూచర్ సిటీ రోడ్డు కాంట్రాక్ట్‌పై రేవంత్‌తో పాటు సీఎం రమేష్ వస్తే తానూ చర్చకు సిద్ధమన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా%ౌ% విలీనం అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్%ౌ% అలాంటి బీఆర్ఎస్ ఏ పార్టీలోనూ విలీనం అయ్యే ప్రసక్తేలేదన్నారు. భారీ స్కామ్‌లు బయటపడ్డ ప్రతిసారీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కామన్ అయిపోయిందని ఫైర్ అయ్యారు కేటీఆర్. అంతకుముందు తెలంగాణకు రేవంత్ రెడ్డే పెద్ద కోవర్ట్ అంటూ నిప్పులు చెరిగారు.
సీఎం రేవంత్ కోవర్ట్ అంటూ కేటీఆర్ అన్న కామెంట్స్‌పై కౌంటర్ ఇచ్చారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. కేటీఆర్‌కు దమ్ముంటే%ౌ% ముందు సీఎం రమేష్ ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎం రమేష్ ఇంటికి కేటీఆర్ వెళ్లారా.. లేదా%ౌ%? పదేళ్లు అధికారంలో ఆంధ్రావాళ్లతో తిరిగింది మీరా కదా%ౌ%? అని ప్రశ్నలు సంధించారు. కేటీఆర్ ఇష్టవచ్చినట్లు మాట్లాడటం ఇప్పటికైనా మానుకోవాలని మండిపడ్డారు ఆది శ్రీనివాస్.
ఇదిలా ఉండగానే కేంద్ర మత్రి బండి సంజయ్ వివాదంలోకి ఎంట్రీ ఇవ్వడం మరింత రచ్చగా మారింది. కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా సీఎం రమేశ్‌ను కరీంనగర్‌ను తానే తీసుకొస్తానని బండి సంజయ్ సవాల్ విసిరారు. దమ్ముంటే కేటీఆర్ చర్చకు సిద్ధమా అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఈ మాటల యుద్ధం ఎక్కడి వరకు దారి తీస్తుందనే ఉత్కంఠ రాజకీయవర్గాల్లో నెలకొంది.

# కవిత ప్రశ్నల వర్షం

రుణమాఫీ చేస్తామంటే రుణాలు అధికంగా తెచ్చుకున్నారని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి కౌలు రైతులను మర్చిపోయారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధికోసమే కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ సార్లు ఢిల్లీకి వెళ్లివచ్చినా ఫలితం లేదని ఎద్దేవా చేశారు ఎమ్మెల్సీ కవిత. పసుపు రైతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఉత్తరం కూడా ఎందుకు రాయలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు. నకిలీ విత్తనాలు అమ్ముతుంటే స్థానిక మంత్రి ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌కు రాణిరుద్రమ ఎయిర్ పోర్ట్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ ఎంపీ సీఎం రమేష్ మాజీ మంత్రి కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై తాను స్పందించనని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# కొడుకును బస్టాండ్‌లో వదిలేసి ప్రియుడితో పరార్..

కొన్నేళ్ల క్రితం పెళ్లయింది.దాదాపు రెండు సంవత్సరాల ఓ కొడుకు కూడా ఉన్నాడు. అయితే, కొన్ని నెలల క్రితం ఆమెకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఆమెను తన వెంట వచ్చేయమని ప్రియుడు గత కొంతకాలం నుంచి అడుగుతూనే ఉన్నాడు. గత రెండు మూడు రోజుల నుంచి అతడి వేధింపులు ఎక్కవయ్యాయి. ఆమె అతడి మాటను కాదనలేకపోయింది. ఇంటినుంచి కొడుకుతో పాటు నల్గొండ బస్టాండ్‌కు వచ్చింది. కొద్దిసేపటి తర్వాత ప్రియుడు కూడా అక్కడికి చేరుకున్నాడు. ప్రియుడు అక్కడికి చేరుకున్న తర్వాత ఆమె తన కొడుకును బస్టాండ్‌లోనే వదిలేసి బయటకు వెళ్లిపోయింది. బయట వేచి ఉన్న ప్రియుడితో పాటు బైకుపై జంప్ అయింది. పాపం పిల్లాడు.. తల్లి ఎంతకీ తిరిగి రాకపోవటంతో పిల్లాడు భయపడ్డాడు. అటు, ఇటు తిరగటం మొదలెట్టాడు. బాలుడ్ని గమనించిన ఆర్టీసీ సిబ్బంది సీసీటీవీ కెమెరాల ఆధారంగా తల్లి ఆనవాళ్లు గుర్తించారు. తర్వాత ఆమె భర్తకు సమాచారం ఇచ్చారు. బిడ్డను పోలీసులకు అప్పగించారు. ఇక, సీసీటీవీ ఫుటేజీల్లో ఆ మహిళ ప్రియుడితో వెళ్లిపోతున్న దృశ్యాలు ఉన్నాయి.

# కర్రు కాల్చి వాత పెట్టాలి..

ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నూరు రోజులు...ఆరు గ్యారంటీలు ఎక్కడ అని కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి ప్రశ్నించాలని అన్నారు. ఇవాళ(ఆదివారం జులై 27) పరకాలలో లలితా కన్వెషన్ హాల్‌లో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లని మాజీ మంత్రి కేటీఆర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీలతో సీఎం రేవంత్‌రెడ్డి గారడీ చేశారని.. రూ.4 వేలు పెన్షన్ అన్నారని.. ఎక్కడ వచ్చాయి..? తులం బంగారం, రైతు బంధు రూ.15 వేలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఓట్ల సమయంలో రైతుబంధు వేస్తున్నారని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ అయ్యా జాగీరు కాదని, ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు.ప్రభుత్వ అధికారులు ఆటలాడుతున్నారని విమర్శించారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు దోచుకోవడమే పని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి రిజర్వేషన్ డ్రామాలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.రానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు సమ్మక్క-సారక్క, రాణి రుద్రమ వారసులు అయిన వరంగల్ ఆడబిడ్డలు కర్రు కాల్చి వాత పెట్టాలని హెచ్చరించారు. మొన్న పార్లమెంటు ఎన్నికలప్పుడు రైతుబంధువేసి ఇప్పుడు పంచాయతీ ఎలక్షన్స్ ఉన్నాయని మళ్లీ రైతుబంధు వేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ కండువా కప్పుకుని మీ ఇంటికి వచ్చే బీఆర్ఎస్ కేడర్‌ను కేసీఆరే వచ్చారని భావించి కడుపులో పెట్టుకొని ఆశీర్వదించాలని కోరారు మాజీ మంత్రి కేటీఆర్.

# ఉపాధ్యాయుడిగా సూర్యాపేట జిల్లా కలెక్టర్

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మునగాల మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉపాధ్యాయుడుగా మారి పదో తరగతి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. మునగాల మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు.అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులకు సూచనలు అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి వైద్య సిబ్బందికి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఎప్పటికప్పుడు శానిటైజర్ చల్లి వ్యాధుల పట్ల ప్రజలకు చైతన్య పరచాలన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలంలోని రామరాజు పల్లి జడల స్వామి మరణించగా వారి ఇంటి దగ్గరికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం లాకావత్ తండా గ్రామ చెందిన మూడ లాల్ సింగ్ నాయక్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతి చెందిన చిత్రపటానికి నివాళులర్పించి ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పెద్దమండూరు గ్రామానికి చెందిన కర్నే యాకన్న మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటి దగ్గర వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చనిపోవడం చాలా బాధాకర విషయమని తెలిపారు ప్రతి కార్యకర్తను నాయకులను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని అన్నారు చనిపోయిన మృతుల కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షులు తీగ దయాకర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి : రవికుమార్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి గ్రామంలో సేవాభారతి ఎల్సిహెచ్ గ్రీన్ ల్యాండ్స్ డా.ఈశ్వర్ చందర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని రవికుమార్ యాదవ్, గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అదే విధంగా ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాగార్జున ఎనక్లేవ్ లోని ఉప్పలపాటి శ్రీకాంత్ నివాసంలో డివిజన్ పరిధిలోని పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు నడుమ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కేక్ కట్ చేశారు. భారీ గజమాలతో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను సన్మానించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, కార్యకర్తలు పూల మొక్కలు అందించి మిఠాయిలు తినిపించి శాలువాతో సత్కరించారు.శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# పరిశోధనల ఫలితాలు సగటు మానవుడి ప్రగతికే .డాక్టర్ అశోక్ పరికిపండ్ల



**కజీపేట్ జూలై 27 నమస్తే హైదరాబాద్** మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా గా రామేశ్వరం నుంచి రాచబాట లో రాష్ట్రపతి గా ఎదిగిన మహనీయుడు అబ్దుల్ కలాం అని, మనం చేసే పరిశోధనల ఫలితాలు సగటు మానవుడి ప్రగతికి ఉపయోగపడాలని ఆకాంక్షించిన గొప్ప మేధావి అని ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మరియు రామలింగారెడ్డి అన్నారు. ఆదివారం నాడు కాజీపేట బాలవికాస ట్రైనింగ్ సెంటర్లో మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మెన్ ఆఫ్ ఇండియా, భారతరత్నఅబ్దుల్ కలాం 10వ వర్ధంతిని పురస్కరించుకొని లీడ్ ఫౌండేషన్ గ్లోబల్ ఆధ్వర్యంలో ఆరోగ్య మిత్ర మరియు లిబర్టీ ఫౌండేషన్ ల సహకారంతో "నివాసయోగ్యమైన భూగోళ పరిరక్షణ". అనే అంశంపై డాక్టర్ అశోక్ అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో వివిధ రంగాల మేధావులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వక్తలు బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ అన్వేష్,వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ రావు, జన విజ్ఞాన వేదిక లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ విక లాంగుల కోసం రూపొందించిన కాలిపర్స్ ,తక్కువ ఖర్చుతో తయారుచేసిన గుండెకు వేసే స్టంట్లు వారి పరిశోధనలు సగటు మానవుని కి ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. ఈరోజు రాకెట్ ప్రయోగాల లో భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన ఘనత కలాం గారిదేనని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా లోని విభజిత ఆరు జిల్లాలలో వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలు అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సామాజిక సేవకులు 18 మందికి "వింగ్స్ ఆఫ్ ఫైర్‌బి 2025" అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన పోటీల ఉమ్మడి జిల్లాల కన్వీనర్లు వెనుగంటి శుభ డాక్టర్, ఆడెపు రాజేంద్రప్రసాద్, డాక్టర్ పిట్ట సత్యం, కుసుమ కృష్ణమోహన్, మమత, వారణాసి మోహన్, ముంజాల బిక్షపతి లతోపాటు వివిధ రంగాల ప్రతినిధులు విశ్రాంత అటవీ జిల్లా అధికారి కాజీపేట పురుషోత్తం, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ చిలుక మారి గోపీనాథ్, డాక్టర్ మాలోతు రవీంద్ర నాయక్ చౌకీదారు, డాక్టర్ తాళ్ల సమ్మయ్య, డాక్టర్ దర్శిని,అన్నం ఫౌండేషన్ శ్రీనివాస్, సైకాలజిస్ట్ నోములవెంకట్, %చీఖీఎజ% ఫౌండేషన్ జాటోతు జయకృష్ణ, అవయవదాతల సంఘం శ్రవణ్ కుమార్, రోటరీ క్లబ్ శ్రీనివాసరావు, బీసీ స్టడీ సర్కిల్ విశ్రాంత ఆచార్యులు విజయకుమార్ లతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాల విద్యార్థిని విద్యార్థులు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. - డా:అశోక్,9989310141

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, జూలై 27 ( నమస్తే హైదరాబాద్):** బోనాల ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉప్పల్ నియోజకవర్గం చిలకనగర్ డివిజన్ లోని కుమ్మరి కుంట పోచమ్మ దేవాలయం,
ఓల్డ్ చిలుక నగర్ మరల మైసమ్మ, పోచమ్మ దేవాలయం,
శ్రీనగర్ కాలనీ 1 బంగారు మైసమ్మ దేవాలయం,
శ్రీనగర్ కాలనీ 2 వరాల మైసమ్మ దేవాలయా లలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు కొంపల్లి బాలరాజ్, ఆకిటి ఆగం రెడ్డి, నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, మంచాల రఘు, సత్యం, కిరణ్, మంగళ నాగరాజ్, బూత్కూర్ బాలచంద్ర, జగదీష్ ముదిరాజ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ థీమ్ పార్కులో మౌలిక వసతులు కల్పించాలి

## - మల్లాపూర్ మాజీ కార్పొరేటర్ కేశవరం ఆంజనేయులు



**ఉప్పల్, జూలై 27 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ లో లక్షలాది రూపాయలు వెచ్చించి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ని థీమ్ పార్కు లో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మౌలిక వసతులు కరువయ్యాయి. అద్భుతంగా నిర్మించిన ఈ పార్కు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు పిల్లలు విద్యార్థులు వస్తున్నారు. అయితే అధికారుల నిర్లక్ష్యం మూలంగా త్రాగడానికి మంచి నీరులేక పిల్లలు బొర్ నీళ్లు తాగాల్సిన దుస్థితి నెలకొంది. మౌలిక వసతుల పర్యవేక్షణలో అధికారులు విఫలమయ్యారని మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు ఆరోపించారు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన పార్కులో మౌలిక వసతులను పర్యవేక్షించడంలో అధికారులు చొరవ చూపడం లేదని అన్నారు. పార్కుకు వచ్చే ప్రజలకు, పిల్లలకు తాగేందుకు మంచినీటి వసతులు కల్పించాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే పార్కులో ఉన్న బాత్ రూమ్ లకు





డోర్లు లేకపోవడం వల్ల పార్కుకు వచ్చే ప్రజలు ఇబ్బందులకు లోనవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్కు పర్యవేక్షణ కోసం అధికారులు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. పార్కులు మౌలిక వసతుల మనకోసం సరియైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల లక్షలాది రూపాయలు హెచ్చించి ఏర్పాటుచేసిన పార్కు ప్రయోజనం వృధా అవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కులు తాగడానికి మంచినీరు, బాత్రూములకు డోర్లు బిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

## హబ్సిగూడ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు..! అభివృద్ధి పనులకు రూ 12. 61 కోట్లు మంజూరు



**ఉప్పల్, జులై 27 ( నమస్తే హైదరాబాద్):** ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి హబ్సిగూడ డివిజన్‌కు భారీగా నిధులను మంజూరు చేస్తున్నారు. నాడు మల్కాజిగి ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వ్యక్తిగా.. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిగారు ఉప్పల్ లో ని హబ్సిగూడ ప్రాంత అభివృద్ధికి రూ.12.61 కోట్ల నిధులను మరోసారి కేటాయించారు.ఉస్మానియా యూనివర్సిటీ నుండి రామంతపూర్ చెరువు వరకు నిర్మించే ఎస్ ఎన్ డి పి వర్క్ పనులు ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఉప్పల్ నియోజకవర్గం



యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, హబ్సిగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలాభిషేకం చేశారు. హబ్సిగూడ డివిజన్ లో ప్రజలకి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆగిరెడ్డి,సుధాకర్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్, వెలిగుట్ట టెంపుల్ డైరెక్టర్ ప్యాట మురళి ముదిరాజ్, రామాలయం టీంపుల్ ఛైర్మన్ బాబు, సొలొమాన్ బాబు,అభయాంజనేయ స్వామి టెంపుల్ డైరెక్టర్ రఘు పటేల్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఆకుల సురేష్, రాజు , జావీద్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డివిజన్ అఖిల్, సాయి, సుమిత్ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# "మోస్ట్ పాపులర్ వైశ్య మేల్"-2025 అవార్డును అందుకున్న డాక్టర్ నరేష్ కుమార్ గజ్జల



**హైదరాబాద్, జూలై 27 ( నమస్తే హైదరాబాద్ ):** గచ్చిబౌలిలోని ప్రధాన్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించిన వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ లో టి ఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. నరేష్ కుమార్ గజ్జల 2025- సంవత్సరానికి "మోస్ట్ పాపులర్ వైశ్య మేల్" అవార్డును అందుకున్నారు.

వైశ్య సమాజంలో విశిష్ట ప్రతిష్ఠ కలిగిన ఈ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఎమ్మాడి ఆవిష్కరించారు. నిష్పక్షపాతమైన, నాణ్యత ఆధారిత ఓటింగ్ విధానం ద్వారా విజేతలను ఎంపిక చేశారు, ఇది ప్రజాభిప్రాయానికి నిఖార్సైన అద్దంపట్టే విధంగా సాగింది. డాక్టర్ నరేష్ గజ్జల న్యూరోసర్జరీ రంగంలో చేసిన విశేష సేవలు, రోగుల పట్ల ఆయన చూపిన మానవత్వం, కమ్యూనిటీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆయన కృషి ఈ అవార్డు అందుకోడానికి ప్రధాన కారణాలయ్యాయి.

ఈ గౌరవాన్ని టి ఎక్స్ హాస్పిటల్స్ గర్వంగా పంచుకుంటోంది. డాక్టర్ నరేష్ మా సంస్థకు చెందిన వారని, తన వైశ్య సమాజంలో ఉత్తమ వైద్యుడిగా గుర్తింపు పొందడం




మాకెంతో గర్వకారణమని టి ఎక్స్ యాజమాన్యం పేర్కొంది. ఆయన చికిత్సా నైపుణ్యం, మానవీయ సేవాభావం, కమ్యూనిటీకి ఇచ్చిన విలువైన కృషికి నిదర్శనంగా నిలిచిందన్నారు.ఈ అవార్డ్స్ కు సుమధుర ఫౌండేషన్ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించింది. అదేవిధంగా మణేపల్లి జ్యువెల్లర్స్, వాసవి కన్స్ట్రక్షన్స్ , యెమ్మడి జ్యువెలర్స్ వ్యవస్థాపకులు వంటి ప్రముఖ వ్యాపారవేత్తల మద్దతుతో ఈ కార్యక్రమం మరింత ఘనతను సంతరించుకుంది.ఈ కార్యక్రమం వైశ్య సమాజపు ప్రతిభ, విశ్వాసం, పరంపరల విలువలకు అద్దం పట్టేలా అత్యంత అర్థవంతంగా కొనసాగింది.

# ఆర్ఆర్ జ్యువలరీ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ జ్యువలరీ షావును ఆదివారం పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ ఆర్ జ్యువలరీ షాప్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా, జే. బలరాం యాదవ్, తిరుపతి యాదవ్, సుద్దపల్లి విజయ్ కృష్ణ, రాజమోహన్ రావు, విజయ్ కుమార్ రెడ్డి, తోట నారాయణ పాల్గొన్నారు.

# శిల్పారామంలో రెండో రోజు ఆకట్టుకున్న భారతీయ నృత్య న్వయ మహోత్సవ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మాదాపూర్ శిల్పారామంలో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ గురువు కిరణ్మయి బోనాల ఆధ్వర్యంలో రెండో రోజు "భారతీయ నృత్య న్వయ మహోత్సవ" ఏ ఫెస్టివల్ ఆఫ్ పరంపర లో ఆదివారం సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ పద్మ కళ్యాణ్ శిష్య బృందం ప్రహ్లాద పట్టాభిషేక శబ్దం, వినరో భాగ్యము విష్ణు కథ అంశాలు ప్రదర్శించారు. వన శ్రీ జయరాం శిష్యుడు వసీం రాజా మహాదేవ శంభో, జగదోద్ధారణ, దేవం దేవం భజే అంశాలు ప్రదర్శించి మెప్పించారు. శ్రీ రొయ్యూరు శేషసాయి బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ ఫౌండర్ , వన శ్రీ రావు సంగీత నాటక అకాడమీ హాజరై కళాకారులను అభినందించారు.

# బెజ్జం యాదగిరి దశదినకర్మలో పాల్గొన్న తవిడ బోయిన గిరిబాబు

ు కుటుంబానికి సానుభూతి తెలియజేసి అండగా ఉంటానని హామీ ఇచ్చిన గిరిబాబు




**ఉప్పల్, జూలై 27 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జై భీమ్ సంఘం అధ్యక్షులు బెజ్జం యాదగిరి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను సానుభూతి తెలిపి వారి పిల్లల భవిష్యత్తుకు అన్ని రకాలుగా సహకరిస్తానని రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తవిడబోయిన గిరిబాబు తెలిపారు. దశదిన కార్యక్రమంలో పబ్బోజు బిక్షపతి చారి, నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు చాంద్ పాషా , బిఆర్ఎస్ రామంతపూర్ డివిజన్ మాజీ అధ్యక్షులు రేపాక కుమారస్వామి, కాయ ఉపేందర్, పబ్బు గణేష్ , పూస మల్లికార్జున్, జంగయ్య, వసంత్ తదితరులు పాల్గొని బెజ్జం యాదగిరికి నివాళులర్పించారు.

---

# హౌసింగ్ బోర్డ్ స్థలాలను ఇష్టారాజ్యంగా వేలం వేస్తామంటే ఊరుకోం..

**కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్):** శుక్రవారం కెపిహెచ్బి కాలనీ ఐదవ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ నందు కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సౌలభ్యం కొరకు దేవాలయాలకు, పాఠశాలలకు, ఆట స్థలాల కొరకు , 10% స్థలాన్ని కేటాయిస్తూ ఆనాడు ప్రభుత్వం హౌసింగ్ బోర్డ్ ద్వారా ఎకరాలలో ల్యాండ్ పులింగ్ చేసి ఈ డబ్ల్యూ ఎస్, ఎల్ ఐ జి, ఎం ఐ జి, హెచ్ ఐ జి రూపేనా వివిధ కేటగిరీల ఇల్లు కట్టించి ప్రజలకు అనుకూలమైన ధరలకు వాయిదా పద్ధతిలో మంజూరు చేశారు , ప్రస్తుతం హౌసింగ్ బోర్డ్ అధికారులు స్థలాలను ప్రవేట్ వ్యక్తులకు వేలం ద్వారా వ్యాపారం చేసి అమ్ముకొని డబ్బులు దండుకోవాలని చూస్తున్నారు ఇది దారుణం. హౌసింగ్ బోర్డ్ లో మిగిలిన ఎకరాల స్థలాలను పాత పద్ధతిలో వివిధ కేటగిరీలలో అన్ని సౌకర్యములతో ఇల్లు కట్టించి అనుకూలమైన ధరలతో ప్రజలకు మంజూరు చేయవలసిందిగా జనసేన తరపున హౌసింగ్ బోర్డ్ అధికారులను కోరుతున్నాం అన్నారు . ఇప్పటివరకు వేలం ద్వారా వచ్చిన ధనమును కొంత శాతం హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధి కొరకు వాడాలని , ఏసియాలోనే అతిపెద్ద హౌసింగ్ బోర్డ్ లో పిల్లలు క్రికెట్ ఆడుకోవడానికి ఆటస్థలం లేదని , కైలాపూర్ గ్రౌండ్ ని పిల్లల ఆడుకోవడానికి అన్ని సౌకర్యాలతో కేటాయించాలని కోరుతూ , పేద ప్రజల శుభకార్యాలకై కేటాయించిన ఫంక్షన్ హాల్ ని కూడా వేలం వేయడానికి హౌసింగ్ బోర్డ్ అధికారుల ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది అట్టి దారుణం జరిగినచో తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్ ,వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్ ,అంజి , సుంకర సాయి, బండిరెడ్డి క్రాంతి , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి

## : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, జూలై 27 ( నమస్తే హైదరాబాద్):** బోనాల పండుగను పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ లో మరల మైసమ్మ, పోచమ్మ ఆలయం , సాయిరాం నగర్ మజ్జి గౌరమ్మ ఆలయం , ఇందిరానగర్ నల్ల పోచమ్మ ఆలయం , కళ్యాణ్ పురి అంబేద్కర్ నగర్ పోచమ్మ ఆలయం , వెంకటేశ్వర కాలనీ అమ్మవారి ఆలయం, చిల్కానగర్ శక్తి జిమ్ పక్కన ఉన్న పోచమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బోనాల పండుగ పర్వదినాన అమ్మవారి ఆశీస్సులు ఉప్పల నియోజకవర్గం ప్రజలు అందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండే విధంగా అమ్మవారు ఆశ్చర్య దించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుడి కమిటీ సభ్యులు మొదలగు వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లిని దర్శించుకున్న రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు





## ఆలయ కమిటీతో కలిసి పూజలు

**ఉప్పల్, జూలై 27 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు బోనాలను పురస్కరించుకొని పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని పోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయాలలో ఆలయ కమిటీ ప్రతి నిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఇప్పటికే రజితపరమేశ్వర్ రెడ్డి ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లను చేయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పోచమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లకు దీవెనలు ఉప్పల్ ప్రజలపై ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు.

# గ్రీన్ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభం

## -కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, జూలై 27 ( నమస్తే హైదరాబాద్ ):** మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో సంక్షేమ సంఘం నూతన భవన నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ విచ్చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా తమ సంక్షేమం కోసం సమస్యలను వివరించుకునేందుకు సమావేశ భవనాన్ని నిర్మిస్తున్నందుకు గ్రీన్ హిల్స్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది, ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రీన్ హిల్స్ కాలనీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త మల్లారెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి రంగారెడ్డి ,సంయుక్త కార్యదర్శి నెమలి సురేష్ , శేఖర్ ,వెంకట్ రెడ్డి ,హనుమంత్ ,శ్రీనివాస్ ,మాధవ్ ,అనిల్ ,హరి ,సంపత్ పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని గోపనపల్లి మంజీర డైమండ్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంజీర డైమండ్ హైట్స్ ప్రాంతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ను అపార్ట్మెంట్ వాసులు కోరారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు . దీంతో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. మంజీర డైమండ్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూగర్భడ్రైనేజీ సీసీ రోడ్డు ,మరియు ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం వ్యవస్థ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను మరియు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని,మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి కాలనీ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు. పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు



తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ హైట్స్ కాలనీ వాసులు వి ఆర్ రావు ,అతుల్,సత్యనారాయణ,రెడ్డి,ఫణి, వెంకటేష్, అర్జున్, వరుణ్,సత్యనారాయణ, ప్రవీణ్, సుందర చారి ,సీనియర్ నాయకులు శేఖర్ సుమన్, తిరుపతి,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ గారికి స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



**హనుమకొండ(నమస్తే హైదరాబాద్ ):** ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా పరకాలకు విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి కరుణాపురం నేషనల్ హైవే వద్ద తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కార్యకర్తలతో కలిసి స్వాగతం పలికారు.

# పెన్షన్ల పెంపు సాధనకై నిర్వహించే భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి రావాలి



**ధర్మసాగర్(నమస్తే హైదరాబాద్):** ధర్మసాగర్ మండలం సాయి పేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేశారు వికలాంగుల వృద్ధుల వితంతువుల చేయూత పింఛన్ దారుల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ బండారి సురేందర్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు వృద్ధులకు వితంతువుల ఒంటరి మహిళల నేత బీడీ కార్మికుల చేయూత పెన్షన్ లు ఆసరా పెన్షన్ 2000 నుండి 6000 వరకు వెంటనే పెంచాలని డిమాండు చేశారు పెన్షన్ సాధన కోసం ఆగస్టు 13న తేదీన హైదరాబాదులో లక్షలాది మందితో నిర్ణయించే భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులు ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు కావున వికలాంగులు చేయూత పించన్దారులందరూ ప్రతి గ్రామం నుండి 100 మందికి తగ్గకుండా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మసాగర్ మండలం ఇన్చార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ సాయి పేట గ్రామ కమిటీ బాధ్యులు సింగారపు పవన్ గంగారపు రాజు గంగారపు కుమారు గంగారపు చేరాలు సోంపల్లి సూరిబాబు సింగారపు పోశయ్య సోంపల్లి రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన..

తెలంగాణపై వరుణుడు దండెత్తాడు. వర్షాల తాకిడి అన్ని జిల్లాల్లోనూ కనిపిస్తుండగా.. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, అరేబియా సముద్రం నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో శుక్రవారం, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే గురువారం రోజంతా హైదరాబాద్ సహా చాలా ప్రాంతాల్లో ముసురు వాతావరణం నెలకొని వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతూ.. జన జీవనాన్ని తీవ్రంగా అస్తవ్యస్తం చేస్తున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 836 ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యాయి. అత్యధిక వర్షపాతం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో 6.5 సెంటీమీటర్లుగా నమోదు కాగా, అదే జిల్లాలోని సిర్పూర్(%%) మండలం లోనవెల్లిలో 5.7 సెంటీమీటర్లు, బెజ్జూరులో 5.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే పెంచికులపేట మండలం యెల్కపల్లిలో 3 సెంటీమీటర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 2.6 సెం.మీ. వర్షం పడింది. మరోవైపు ములుగు, భద్రాద్రి జిల్లాల్లో కిన్నెరసాని, ముర్రేడు, తాలిపేరు, జల్లేరు వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. భూపాలపల్లి, ఖమ్మం జిల్లాల్లో పలు లోతట్టు వంతెనలు మునిగిపోయాయి. ఖమ్మం జిల్లా చిన్నమండవకు చెందిన పశువుల కాపరులు మున్నేరులో పెరిగిన వరద నీటిలో ఓ లంకలో చిక్కుకుపోయారు. వారిని ఖమ్మం ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు పడవల సాయంతో రక్షించారు.వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం శుక్రవారం కామారెడ్డి, మెదక్, జనగామ, హనుమకొండ, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి, ములుగు, భూపాలపల్లి, నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. శనివారం అన్ని జిల్లాల్లో వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఆదివారం నాడు మళ్లీ పలు జిల్లాల్లో వర్షం పడే అవకాశం ఉండగా, సోమవారం హైదరాబాద్‌తో పాటు మిగిలిన పలు జిల్లాల్లో వర్షాల తీవ్రత కొనసాగనుంది.



అధికారులను అప్రమత్తం చేసిన సీఎం..రాష్ట్రవ్యాప్తంగా వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న సీఎం, గురువారం సీఎంవో అధికారులతో మాట్లాడి జిల్లా కలెక్టర్లు సహా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చెరువులు, కుంటలు నిండిపోయే స్థితిలో ఉండడంతో ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

# హబ్సిగూడ డివిజన్ లో ఘనంగా ఫలహార బండ్ల ఊరేగింపు

## - పాల్గొన్న జెక్కిడి శివసేన రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్, జూలై 27 ( నమస్తే హైదరాబాద్ ):** హబ్సిగూడ డివిజన్ లో ఆషాడ బోనాల ఉత్సవాలలో పలారం బండి ఊరేగింపు లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లిజెక్కిడి శివ చరణ్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శామ్ (పండు) తదితరులు హబ్సిగూడ డివిజన్ లోని రామ్ రెడ్డి నగర్,వాసవినగర్,-4 వాసవినగర్ - 2, కామాక్షిపురం, శ్రీనివాసపురం ఇతర ప్రాంతాల్లో జరిగిన పలహార బండి ఊరేగింపు లో పాల్గొన్నారు.

# మేడిపల్లి భగత్ సింగ్ నగర్ లో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో మేడిపల్లి భగత్ సింగ్ నగర్ కాలనీలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్త పర్యటించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వర్, మేడిపల్లి మండల తహసీల్దార్ హసీనా తో కలిసి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారితో మాట్లాడారు.ప్రభుత్వం వారికి సర్వేనెంబర్= 48, 5 ఎకరాల స్థలంలో వేసినటువంటి గుడిసె వాసులకు జీ ప్లస్ టూ ప్రకారం ఇండ్లు నిర్మించి మోడరన్ కాలనీ గా తీర్చిదిద్దానున్నామని అందుకు అందరూ సహకరించాలని కోరారు. కానీ అక్కడ నివాసులు ఆవిధంగా నిర్మాణానికి ఒప్పుకోలేదు. తమకు 60 గజాలు పట్టా ఇచ్చి, అందులో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తమకు అదిశగా తమకు ప్రభుత్వం నుండి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నివాసులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. మీ ప్రతిపాదనను ప్రభుత్వానికి తెలియజేస్తానని తెలిపి అక్కడినుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి బి బాలరాజ్ కాలనీవాసులు నాగరాజు ఇస్తారి సోమరాజు సిహెచ్ మాధవి మహాలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేసిన వ్యవసాయ అధికారి దివ్య,ఎస్సై సృజన్ కుమార్







**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి బి దివ్య,స్థానిక ఎస్సై సృజన్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దివ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి డీలరు పివో వైస్ మిషన్ ద్వారా ఎరువులను అమ్మాలన్నారు. లైసెన్స్ స్టాక్ బోర్డు ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని చెప్పారు. విత్తన అమ్మకాలను రైతు వారిగా రిజిస్టర్ లో పొందుపరచాలని సూచించారు. ఏ డీలర్ అయిన ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎరువులు పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. వారితోపాటు ఏఈఓ సాగర్, కానిస్టేబుల్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల కోసం పలు డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి శుక్రవారం కెపిహెచ్బి మరియు ఫతేనగర్ డివిజన్ లలో పర్యటించారు.ముఖ్యంగా ప్రజలు ట్రాఫిక్ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని కూకట్ పల్లి లో ఇప్పటికే గత పదేళ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఫ్లై ఓవర్లు,అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ కార్యక్రమాలను చేపట్టామని అయినా కూడా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో కొత్త ఫ్లై ఓవర్లు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేయడానికి ఇందులో భాగంగా వసంత నగర్ కాలనీ నుంచి గోకుల్ ఫ్లాట్స్ మీదుగా హై టెన్షన్ రోడ్డులో రైలు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, మరియు కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలము క్రీడా ప్రాంగణంగా మార్చుటకు పరిశీలన, అలాగే జేఎన్టీయూ సర్కిల్ అభివృద్ధికి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్కై వే ఏర్పాటు చేయడం కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం మరియు కూకట్ పల్లివై జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మరియు అండర్ పాస్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టే విధంగా నిర్ణయించారు. అనంతరం ఫతేనగర్ వెంకటేశ్వర నగర్ లో పాత నడక బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానికి నూతనంగా నిర్మాణం చేసేటట్లు చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, పండాల సతీష్ గౌడ్,స్ చిన్నారెడ్డి, ఈ ఈ రమేష్, డి ఈ శంకర్, ఏ ఈ రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని,అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ ప్రజలకు సూచించారు.శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని విశ్వేశరయ్య కాలనీ, సాయి నగర్ కాలనీలలో ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి ఎమ్మెల్యే గాంధీ పర్యటించారు. సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుద్దూ గత రెండు మూడు రోజులుగా అన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ వారు తెలియజేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వర్షం వల్ల తడిసిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలను తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇంట్లో ఉండే విద్యుత్ పరికరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వయోవృద్ధులు బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం రాష్ట్ర ఐటీ ,పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలు స్వామి వారిని దర్శించుకొని అనంతరం దేవాలయ సముదాయంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానదేంద్ర స్వామిని మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి , మిరియాల రాఘవ రావు, సుభాష్, సుప్రజ ప్రవీణ్, ఉరిటీ వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్):** ఆల్విన్ కాలనీ124 డివిజన్ పరిధిలోని శంషిగుడా లో నివసించే మంగలి శంకర్(54) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డి వి.జి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కాసాని శంకర్, మల్లేష్, ఫారూఖ్, శివ, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# సొంత ఖర్చులతో పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ను పెట్టిన వేణుగోపాల్ రెడ్డి దంపతులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామానికి చెందిన వంగాల వేణుగోపాల్ రెడ్డి సరళ రెడ్డి దంపతులు గత కొద్ది రోజుల క్రితం వారి మనవడు పుట్టినరోజు సందర్భంగా తన సొంత ఖర్చులతో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పిల్లలకు వాటర్ బాటిల్స్ బహుమతులుగా అందజేశారు. అలాగే వారు ఇచ్చిన మాట ప్రకారం మినరల్ వాటర్ ప్లాంట్ పెడతానని వెంటనే 50,000 రూపాయలు పెట్టుబడితో శుక్రవారం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను అభినందించిన, స్కూల్ హెచ్ఎం సుచిత్ర ఆనంద్, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల నరసింహ గౌడ్, కత్తుల సోమిరెడ్డి,వడ్లకొండ పద్మయ, కొండ చిన్న మల్లారెడ్డి, కొమ్ము రాములు, దాస గాని బిక్షపతి, బుచ్చిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు,పాల్గొన్నారు,

# అత్యంత పవిత్రమైన మక్కాకు వెళ్తున్న జర్నలిస్టు సిరాజ్ ను సన్మానించిన... ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు......

**నమస్తే హైదరాబాద్,** కల్వకుర్తి పట్టణానికి చెందిన రిపోర్టర్ సిరాజ్ ఈనెల 26 తేదీన తన సోదరుడితో కలిసి మక్కా ఉమ్రా యాత్రకు వెళ్తున్న సందర్భంగా కల్వకుర్తి జర్నలిస్టు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మక్కాయాత్ర ముగించుకొని ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు లు పాల్గొన్నారు.

# 3.40 లక్షల తోR&B అతిధిగృహం ప్రారంభోత్సవం .





**నమస్తే హైదరాబాద్ :** సత్తెనపల్లి పట్టణ లో 75 లక్షలతో ఆధునికీకరణ చేసిన ఉప ఖజానా కార్యాలయం మరియు మూడు కోట్ల 45 లక్షలతో ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రారంభించిన రోడ్లు భవనాలు మరియు పెట్టుబడుల మౌలిక సదుపాయాల శాఖ మంత్రి వర్యులు శ్రీ బిసి జనార్ధన్ రెడ్డి గారు మరియు మాజీ మంత్రి వర్యులు శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు

3.40 లక్షల తో%=ఒదీ% అతిధిగృహం ప్రారంభోత్సవం .

గతంలో నేరస్తుల అడ్డాగా మారిన సత్తెనపల్లి %=ఒదీ% అతిథిగృహం..

తెలుగుదేశం పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం ..

గుంతలు లేని రాష్ట్రం గా మారుస్తాం..

జగన్ పాలనలో అభివృద్ధి శూన్యం ..

రాష్ట్రంలో 2వేల కోట్లతో రోడ్ల మరమ్మతులు కు శ్రీకారం..

కొండమోడు%ఒ%పేరేచర్ల జాతీయ రహదారి పనులు ప్రారంభం..

రాష్ట్రాన్ని నాశనం చేసి ,అప్పల పాలు చేశాడు జగన్ రెడ్డి ..

వైసీపీ పాలనలో కల్తీ మధ్యం ఏరులైపారింది ..

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాము ..

వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు ..

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం ..

వైసీపీ పాలనలో రాష్ట్రం నాశనం ..

రౌడీలను ,గంజాయి బ్యాచ్ ల ను పలకరింపు న కు రోడ్డు మీదకు వచ్చిన జగన్ రెడ్డి

గ్రామాల్లో కులాలను రెచ్చకొడుతున్నారు.

వైసీపీ నాయకులు రప్ప రప్ప అంటూ కవ్వింపు చర్యలు పాల్పడుతున్నారు ..

వైసీపీ పార్టీ ని ప్రజలు తిరస్కరించారు ..

రాష్ట్రం అభివృద్ధి ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితోనే సాధ్యం ..

వైసీపీ హయాంలో పోలవరం పక్కన పెట్టారు ..

ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్నా రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అవమాన పరిచే విధంగా కవర్ కప్పి అవమాన పరుస్తున్న కాంగ్రెస్ శ్రేణులు....



**నమస్తే హైదరాబాద్ :** కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఒక మూలకు పడేసి నల్ల కవర్ కప్పి అవమాన పరుస్తున్న కొందరు కాంగ్రెస్ నాయకులు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తుంది. మరి రాజీవ్ గాంధీ విగ్రహానికి ఉన్న కవర్ను తొలగించి. ఒక మంచి స్థలం ఏర్పాటు చేసి అక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అని వ్యవసాయ మార్కెట్ కు వచ్చే పలువురు అంటున్నారు. దేశ చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అలాంటి పార్టీ నాయకులు అధ్యక్షులు అయినటువంటి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఇలా ఒక సైడ్ పెట్టడం చాలా అవమానకరమని కొందరు వాపోతున్నారు. ఏదేమైనా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది మరి ఎందుకు ఇలా మహానుభావులను పక్కన పెట్టడం అది కూడా స్వయాన ముఖ్యమంత్రి గ్రామానికి సమీపంలో ఉన్న కల్వకుర్తిలో ఇలా వ్యవసాయ మార్కెట్లో మహనీయులను పక్కన పెట్టడం మర్యాద కాదని వెంటనే స్పందించి వెంటనే ఒక ప్రదేశం నిర్ణయించి అక్కడ అమర్చాలని కల్వకుర్తి వాసులు అంటున్నారు. ఇది ఇలా ఉండగానే శ్రీశైలం ఎక్స్ రోడ్ వంగూరు కు వెళ్లే దారిలో అంబేద్కర్ గారి విగ్రహం జ్యోతిబాపూలే విగ్రహం వంటి మహనీయుల విగ్రహాలు రోడ్డు పక్కన పొదల్లో పెట్టడం ఎంతవరకు సమంజసం అని శ్రీశైలం వెళ్లే వాహనదారులు వాపోతున్నారు. అది కూడా ఒక సీఎం ఉన్నటువంటి కొండారెడ్డిపల్లి. కల్వకుర్తి శ్రీశైలం ఎక్స్ రోడ్ లో ఇలా మహనీయులను రోడ్లకు ఇరుకు పొదల్లో పెట్టడం వారు చేసిన మంచిని మర్చిపోవడం సమంజసం కాదు అని సిటిజన్స్ అంటున్నారు. మరి ప్రస్తుతం ఇటు రాజీవ్ గాంధీ విగ్రహం. అటు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం

జ్యోతిబాపూలే విగ్రహం వంటి వాటిని మంచి చౌరస్తాలో అమర్చి వారికి మర్యాద ఇచ్చి విగ్రహాలను గౌరవించవలసిందిగా స్థానికులు కోరుకుంటున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రస్తుతం అధికారంలో ఉంది కాబట్టి వీటిని వెంటనే. మంచి ప్రదేశంలో పెట్టవలసిందిగా కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేను కోరుతున్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తున్న దృష్ట్యా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. మట్టి మిద్దెలు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మరియు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,చెరువు పరివాహక ప్రాంతంలో నీటిలోకి ఎవరు వెళ్లొద్దు, పశువుల సైతం నీటిలోకి తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించాలి , విద్యుత్ స్తంభాలకు ట్రాన్స్ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు వాటి దగ్గరకు వెళ్లొద్దని సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## చిలుకూరు జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్, జీవరాసుల పై అవగాహన సదస్సు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలో చిలుకూరు జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో ప్లాస్టిక్ జీవరాశులపై వాటి ప్రభావం అనేటువంటి అంశంపై పిల్లలకు డిబేట్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త శ్రీ కొల్లు లక్ష్మణరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమం సమన్వయకర్త కైలాస వెంకటేశ్వర్లు, సహ ఉపాధ్యాయులు రాజారాం, కోదండరామయ్య, టీచర్స్ అంకిరెడ్డి,సత్యనారాయణ గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ బీసీ ,ఎస్సీ ,ఎస్టీ రైట్స్ తోనే తెలంగాణ అణగారిన వర్గాలకు అధికారాన్ని అధిస్తామని రాష్ట్ర నాయకులు బరిగల దుర్గప్రసాద్ మహారాజ్ అన్నారు.నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ ,ఎస్సీ ,ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భావ సదస్సును 27 ఆదివారం పి ఆర్ టి యు భవన్ లో నిర్వహించినట్లు తెలియజే శారు. బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ల రాజ్యాధికార సాధన ఆవిర్భావ సదస్సు కు ముఖ్యఅతిథిగా విశారదన్ మహారాజ్ ముఖ్య వక్తగా టీ చిరంజీవులు రిటైర్డ్ హాజరవుతున్నట్లుగా పేర్కొన్నారు. వర్గాలకు రాజ్యాధికారం అందన%శీ%త దూరంగా ఉందన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో 27న జరిగే ఈ సదస్సుకు పెద్ద ఎత్తున బీసీ ,ఎస్సీ ,ఎస్టీలు అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు బోగోజు మహేశ్వర చారి ,కళ్యాణ్ గౌడ్ , రాచమల్ల కృష్ణ యాదవ్, తలారి రాంబాబు, శంకర్, వినోద్,,లింగాయన్ ,జగన్,రవి, వంశి,సైదులు, సైదన్ గర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పోటీ పరీక్షలకు సన్నదమయ్యే నిరుద్యోగులు విన్నర్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి.

### నల్లగొండ డి.ఎస్.పి, కె. శివరాం రెడ్డి.



**నమస్తే హైదరాబాద్ :** వివిధ పోటీ పరీక్షలకు సన్నద మయ్యే నిరుద్యోగ అభ్యర్థులు విన్నర్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ డి.ఎస్.పి, కె. శివరాం రెడ్డి కోరారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోని ఎల్విటి మార్కెట్లో నూతనంగా ఏర్పాటు చేసిన విన్నర్ లైబ్రరీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లగొండ డిఎస్పీకే శివరాం రెడ్డి మాట్లాడుతూ నిశ్శబ్దమైన ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో విన్నర్ లైబ్రరీని నిర్వాహకులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.. ప్రతి నిరుద్యోగ అభ్యర్థి వివిధ సమస్యలను పరిష్కరించే దిశగా మరిచిపోయే వాతావరణంలో ఒక సర్వస్థితి దేవాలయంలో గా ఈ విన్నర్ లైబ్రరీ ఉపయోగపడుతుందన్నారు.

విన్నర్ లైబ్రరీ నిర్వాహకులు బొడ్డుపల్లి లింగయ్య మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థులు ఆహ్లాదకరమైన ప్రశాంతమైన వాతావరణంతో ఎయిర్ కండిషన్లో 35 మందికి వేరు వేరుగా క్యాబిన్లతో సకల సౌకర్యాలతో ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 5 గంటల నుండి రాత్రి 10:30 వరకు ఈ విన్నర్ లైబ్రరీ వినియోగంలో ఉంటుందన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నదమయ్యే నిరుద్యోగ అభ్యర్థులు నెలకు ?1000 చెల్లించవలసి ఉ ంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల సురేష్, అశోక్, ఆంజనేయులు ,ఇస్లాం, గిరి ,రమేష్, వెంకటనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే పకడ్బందీగా నిర్వహించాం - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**నమస్తే హైదరాబాద్ :** అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో కులగణన ప్రక్రియ ప్రారంభం ప్రణాళికాబద్ధంగా 94 వేల మంది ఎన్యూమరేటర్లతో సర్వే.స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు బిల్లులకు అసెంబ్లీలో ఆమోదం.రాష్ట్రంలో కులగణన న్యాయ సమీక్షకు కట్టుబడి ఉన్నాం. మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటి పారుదల మరియు పౌరసరఫరాల మంత్రి.

## ముందస్తు చర్యలు చేపట్టాలి

రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి శ్రీధర్, కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారంవీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కల్కెటర్‌లు, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు, మిషన్ భగరీథ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకంఉండా తక్షణమే ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు, మురుగు కాలువ శుభ్రత, రహదారులపై మురికి నీరు నిలువల తొలగింపు, దోమల వృద్ధిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. తెగిన రహదారులు, రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి శ్రీధర్, కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారంవీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కల్కెటర్‌లు,కల్వర్టులకు వెంటనే మరమ్మతులు చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని చెప్పారు. రాబోయే రెండు నెలలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, పంచాయతీ అదికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చింతలమానేపల్లి మండలంలో రహదారులు తెగిపోగా రూ.20 లక్షల వ్యయంతో సత్వరమే మరమ్మతులు చేపడుతున్నామని అన్నారు. ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీరు అందిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో పారిశు?ధ్య పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, పంచాయతీ రాజ్ ఈఈ కృష్ణ, మిషన్ భగీరథ ఈఈ సిద్ధిఖి తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## ఎన్నాళ్లకెన్నాళ్లకు.. తిరుమల శ్రీవారి సేవలో అలనాటి హీరోయిన్

పై ఫొటోలో ఉన్నదెవరో గుర్తు పట్టారా? ఇప్పటితరానికి పెద్దగా తెలియకపోవచ్చు. కానీ 90వ దశకంలో హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిందీ అందాల తార. శ్రీలంక రాజధాని కొలంబోలో పుట్టి పెరిగిందీ అందాల తార. తెలుగుతో పాటు తమిళ్ సినిమాల్లోనూ హీరోయిన్ గా మెరిసింది. నటించింది తక్కువ సినిమాలే అయినా తన అందం, అభినయంతో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ వంటి స్టార్ హీరోలతో కూడా స్క్రీన్ షేర్ చేసుకుందీ అందాల తార. కేవలం సినిమాలే కాదు సీరియల్స్ బాగా చూసే వారికి కూడా ఈ ముద్దుగుమ్మ బాగా పరిచయమే. తెలుగులో పలు సూపర్ హిట్ సీరియల్స్ లో నటించి మెప్పించిందీ అందాల తార. ఇప్పటికీ కొన్ని తమిళ్ సీరియల్స్ లో రెగ్యులర్ గా కనిపిస్తోంది. తాజాగా ఈ సీనియర్ నటి శనివారం (జులై26) తిరుమలలో సందడి చేసింది. ఏడుకొండలవాడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంది. దీంతో ఆమెకు సంబంధించిన కొన్ని ఫొటోలు, వీడియోలు వైరలయ్యాయి. వీటిని చూసిన చాలా మంది ఆమెను గుర్తు పట్టలేకపోయారు? మరి మీరు గుర్తు పట్టారా? తను మరెవరో కాదు సింధూర పువ్వు హీరోయిన్ నిరోషా.తెలుగులో సింధూర పువ్వు, నారీ నారీ నడుమ మురారి, కొబ్బరి బొండాం, స్టూవర్టుపురం పోలీస్ స్టేషన్, ముద్దుల మావయ్య, అత్తింట్లో అద్దె మొగుడు, ముగ్గురు అత్తల ముద్దుల అల్లుడు, డిటెక్టివ్ నారద, వన్ బై టూ, పచ్చని సంసారం, భలే ఖైదీలు తదితర సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది నిరోషా. అలాగే కొన్ని తమిళ్, మలయాళం సినిమాల్లోనూ నటించింది. అలాగే సీరియల్స్ విషయానికి వస్తే.. సుడి గుండాలు, ఇది కథ కాదు, మావిడాకులు, జనని, మనసా కవ్వించకే, కథ కాని కథ, దేవతలరా దీవించండి తదితర ధారావాహికలతో బుల్లితెర ఆడియెన్స్ కు చేరువైంది.





## ప్రతి రోజూ జీడిపప్పు తింటున్నారా..? ఎన్ని తింటే ఆరోగ్యానికి మంచిదో తెలుసా..?

డ్రై ఫ్రూట్స్ లో జీడిపప్పు చాలా ప్రత్యేకమైనది. దీనికి బోలెడంత రుచి ఉంటుంది. చాలా వంటకాల్లో దీన్ని వాడతారు. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ దీన్ని చాలా ఇష్టపడతారు. జీడిపప్పు ఆరోగ్యానికి ఎంతో మంచిది. కానీ రోజూ ఎంత తినాలో, ఎన్ని తింటే శరీరానికి మంచి జరుగుతుందో చాలా మందికి తెలియకపోవచ్చు. ఇతర నట్స్ తో పోలిస్తే జీడిపప్పుకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. హల్వా, పాయసం, స్వీట్స్, బిర్యానీ, పులావ్ లాంటి వాటిలో దీన్ని తరచూ వాడుతాం. అయితే దీన్ని ఎక్కువగా తినడం మంచిదేనా..? ఎంత తినాలి..? అనే ప్రశ్నలు చాలా మందిలో ఉంటాయి.

నిజం చెప్పాలంటే జీడిపప్పులో మంచి కొవ్వులు ఉంటాయి. అంతే కాదు దీని ద్వారా ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, కాపర్, విటమిన్ %దీ%2, జింక్, ఫైబర్ లాంటి శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. ఇవన్నీ శక్తినిచ్చేవి కావడం వల్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

అయితే దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరానికి హానికరంగా మారే అవకాశమూ ఉంది. సరైన మోతాదులో తీసుకుంటేనే ఉపయోగపడుతుంది. సాధారణంగా రోజుకు 5 నుంచి 10 జీడిపప్పులు తినడమే సరిపోతుంది. కొవ్వులు ప్రోటీన్ ఎక్కువ అవసరమైన వాళ్ళు 15 నుంచి 30 వరకు కూడా తీసుకోవచ్చు. కానీ బరువు పెరుగుతారనే ఆలోచన ఉంటే డైటీషియన్ సలహా తీసుకున్న తర్వాతే తినాలి.

కొంతమంది రోజుకు 30కి పైగా జీడిపప్పులు తింటుంటారు. కానీ అంతగా తినడం అందరికీ మంచిది కాదు. మీరు ఆటలలో పాల్గొనేవారైనా.. బాడీ బిల్డర్ అయినా.. జీడిపప్పులు అధికంగా తినేటప్పుడు జాగ్రత్త అవసరం. ఎందుకంటే అటువంటి వ్యక్తుల శరీరంలో మెటబాలిజం వేగంగా జరుగుతుంది.

అంటే వాళ్ల శరీరం తిన్న ఆహారాన్ని త్వరగా శక్తిగా మార్చేస్తుంది. దాంతో వారు ఎక్కువ శక్తిని తక్కువ సమయంలో ఖర్చు చేయగలుగుతారు. కానీ సాధారణ జీవనశైలిలో ఉన్నవారు అంత శక్తిని ఖర్చు చేయలేరు కాబట్టి ఎక్కువ జీడిపప్పులు తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

కానీ సాధారణ జీవనశైలిలో ఉన్నవారు ఎక్కువగా జీడిపప్పు తింటే బరువు పెరగడం మొదలవుతుంది. ఇందులో ఎక్కువగా కొవ్వులు, క్యాలరీలు ఉండటం వల్ల ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఒత్తిడి, అలర్జీలు, కడుపునొప్పులు, వాంతులు, అలసట, వాపులు లాంటి సమస్యలు రావొచ్చు.

అందుకే జీడిపప్పు తినేటప్పుడు మీ ఆరోగ్య పరిస్థితిని చూసి.. సరైన పరిమితిలోనే తీసుకోవడం మంచిది. మితంగా తీసుకుంటేనే జీడిపప్పు ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



## నీటిని మరిగిస్తే బ్యాక్టీరియా చనిపోతుందా..?

నీరు మన జీవితానికి చాలా అవసరం.. కానీ కొన్నిసార్లు అందులో హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు ఉండవచ్చు. ఈ సూక్ష్మక్రిములు మురికి నీరు, పైపులైన్ లీకేజీ లేదా అపరిశుభ్రమైన నిల్వ కారణంగా వృద్ధి చెందుతాయి. బ్యాక్టీరియా కలిగిన నీటిని తాగడం వల్ల విరేచనాలు, టైఫాయిడ్, కలరా, ఫుడ్ పాయిజనింగ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అలాంటి నీటిని ఎక్కువసేపు తాగడం వల్ల శరీర రోగనిరోధక శక్తి బలహీనపడి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు వస్తాయి. దీని ప్రభావం పిల్లలు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో మరింత ప్రమాదకరంగా ఉంటుంది. అందువల్ల, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి శుభ్రమైన, సురక్షితమైన నీటిని తాగడం చాలా ముఖ్యం.. శుభ్రమైన నీరు తాగడం వల్ల మన మొత్తం ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. స్వచ్ఛమైన నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేటెడ్ గా, ప్రకాశవంతంగా ఉంచుతుంది.. ఇంకా శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. శుభ్రమైన నీరు తాగడం వల్ల మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. మూత్ర సంక్రమణ వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీనితో పాటు, ఇది శక్తి స్థాయిలను నిర్వహిస్తుంది.. ఇది రోజువారీ పనిలో సహాయపడుతుంది. శరీరానికి బ్యాక్టీరియా లేని నీరు అందినప్పుడు.. రోగనిరోధక శక్తి బలంగా మారుతుంది.. వ్యాధులను నివారిస్తుంది. కాబట్టి, ఎల్లప్పుడూ శుభ్రమైన, సురక్షితమైన నీటిని తాగడం అలవాటు చేసుకోవాలి.

## 114 బంతుల్లో డబుల్ సెంచరీ.. వరుసగా 5 సెంచరీలు.



మాంచెస్టర్ టెస్ట్‌లో రిషబ్ పంత్ కాలికి గాయం కావడంతో, ఈ సిరీస్‌లో ఇకపై పాల్గొనలేడు. అతని స్థానంలో ఇషాన్ కిషన్‌ను ఎంపిక చేయాలనే చర్చ జరిగింది. కానీ. ఇప్పుడు అతని స్థానంలో తమిళనాడు వికెట్ కీపర్‌కు ఈ అవకాశం లభించింది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత జట్టుకు గాయాల బెడద వెంటాడుతోంది. మాంచెస్టర్‌లో జరుగుతున్న నాలుగో టెస్టులో రిషబ్ పంత్‌కు కాలికి గాయం కావడంతో, చివరి టెస్టుకు అతని స్థానంలో తమిళనాడు వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ ఎన్. జగదీశన్‌ను ఎంపిక చేశారు. ఇది జగదీశన్‌కు భారత టెస్ట్ జట్టులోకి తొలి పిలుపు కావడం విశేషం.

పంత్ గాయం, జట్టుకు ఎదురుదెబ్బ..

నాలుగో టెస్టు మొదటి రోజున బ్యాటింగ్ చేస్తున్నప్పుడు క్రిస్ వోక్స్ వేసిన బంతి తగిలి పంత్ కాలికి గాయమైంది. తీవ్ర నొప్పి ఉన్నప్పటికీ, పంత్ రెండో రోజున బ్యాటింగ్‌కు దిగి అర్ధ సెంచరీ సాధించి తన పోరాట పటిమను చాటాడు. అయితే, గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో, అతను ఈ మ్యాచ్‌లో వికెట్ కీపింగ్ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో ధ్రువ్ జురెల్ కీపింగ్ చేశాడు. స్కానింగ్‌లో పంత్‌కు కాలి బొటనవేలుకు ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దీంతో అతను మిగిలిన సిరీస్‌కు దూరం కానున్నాడు.

భారత జట్టు వైస్ కెప్టెన్, కీలక వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ అయిన పంత్ లేకపోవడం జట్టుకు పెద్ద లోటు. అతను సిరీస్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు, మూడు అర్ధ సెంచరీలు చేసి భారత బ్యాటింగ్‌కు వెన్నెముకగా నిలిచాడు. ఇషాన్ కిషన్ కూడా చీలమండ గాయం కారణంగా అందుబాటులో లేకపోవడంతో, సెలెక్టర్లు ఎన్. జగదీశన్ వైపు మొగ్గు చూపారు.

జగదీశన్‌కు అద్భుత అవకాశం..

29 ఏళ్ల ఎన్. జగదీశన్ దేశీయ క్రికెట్‌లో తమిళనాడు తరపున నిలకడగా రాణిస్తున్న వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అతని రికార్డు ఆకట్టుకుంటుంది.

ఫస్ట్-క్లాస్ క్రికెట్: 52 మ్యాచ్‌లలో 47.50 సగటుతో 3,373 పరుగులు.

సెంచరీలు: 10

అర్ధ సెంచరీలు: 14

గత రంజీ ట్రోఫీ సీజన్‌లో, జగదీశన్ తమిళనాడు తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఎనిమిది మ్యాచ్‌లలో 56.16 సగటుతో 674 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఐదు అర్ధ సెంచరీలు ఉన్నాయి. వికెట్ కీపర్‌లలో విదర్భకు చెందిన అక్షయ్ వద్కర్ మాత్రమే అతనికంటే ఎక్కువ పరుగులు చేశాడు. జగదీశన్‌కు భారత జట్టులోకి ఈ పిలుపు అకస్మాత్తుగా రాలేదని, గత రెండు-మూడు సంవత్సరాలుగా అతను "టార్గెటెడ్ ప్లేయర్స్ లిస్ట్"లో ఉన్నాడని స్వయంగా తెలిపాడు. %చీజూ%లో ఇతర టాప్ వికెట్ కీపర్లతో కలిసి శిక్షణ పొందానని, అంతర్జాతీయ అవకాశాల కోసం తాను సిద్ధంగా ఉన్నానని చెప్పాడు. ధ్రువ్ జురెల్ జట్టులో ఉన్నప్పటికీ, జగదీశన్‌కు అంతర్జాతీయ టెస్ట్ అరంగేట్రం చేసే అవకాశం వస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.

రిషబ్ పంత్‌కు గాయం కావడం భారత జట్టుకు ఒక నష్టం అయినప్పటికీ, ఎన్. జగదీశన్‌కు ఇది ఒక పెద్ద అవకాశం. దేశీయ క్రికెట్‌లో తన నిలకడైన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించిన జగదీశన్, ఈ అవకాశాన్ని ఎలా సద్వినియోగం చేసుకుంటాడో చూడాలి. భారత జట్టు ఇంగ్లాండ్‌తో చివరి టెస్టులో ఎలా రాణిస్తుందో వేచి చూడాలి.

## ఆసియా కప్‌లో టీమిండియా షెడ్యూల్ ఇదే.. భారత్, పాక్ మ్యాచ్ ఎప్పుడంటే..?

క్రికెట్ అభిమానుల ఎదురుచూపులకు తెరపడింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ (పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్) 2025 ఆసియా కప్ షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి సెప్టెంబర్ 28 వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) లో జరగనుంది. మొత్తం 8 దేశాలు పాల్గొనే ఈ టీ20 ఫార్మాట్ టోర్నీలో భారత జట్టు మ్యాచ్‌లు ఎప్పుడు, ఎవరితో ఆడతాయో తెలుసుకుందాం..

యూఏఈలో ఆసియా కప్: ఆతిథ్యం భారత్‌దే..!

ఆసియా కప్ 2025కు అధికారికంగా భారత్ ఆతిథ్యమిస్తున్నప్పటికీ, భారత, పాకిస్థాన్‌ల మధ్య కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా మ్యాచ్‌లను తటస్థ వేదిక అయిన యూఏఈకి తరలించారు. దుబాయ్, అబుధాబి నగరాల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. మొత్తం 19 మ్యాచ్‌లు ఆడనున్నారు.

భారత జట్టు మ్యాచ్‌ల వివరాలు (గ్రూప్ స్టేజ్):

మొహ్సిన్ నఖ్వీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, భారత జట్టు గ్రూప్ ఏలో ఉంది. ఈ గ్రూప్‌లో భారత్‌తో పాటు పాకిస్థాన్, యూఏఈ, ఒమన్ జట్లు ఉన్నాయి.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..